15.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/14/2024 6:35 PM Page 1




www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం అక్టోబర్ 15, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - శరదృతువుఆశ్వయుజ మాసం - శుక్ల పక్షంతిథి: త్రయోదశి రా09.52 వరకువారం: మంగళవారం (బౌమ్యవాసరే)నక్షత్రం: పూర్వాభాద్రదుర్ముహూర్తము: ఉ.8.24 - 9.12అమృతకాలం:ఉ7.30- 8.30
రాహుకాలం:మ3.00 - 4.30
యమగండ/కేతుకాలం:ఉ09.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 40 వైఎస్ఆర్/కడప | మంగళవారం, 15 అక్టోబర్ 2024 | ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి | పేజీలు :08 | వెల: రూ. 4.00

Vol : 09 Issue : 40 YSR/KADAPA | Tuesday, 15 October 2024 | Editor. Neelam .Anjaneya Reddy | Pages:08 | Rs. 4.00

# నాకు అత్యంత సన్నిహితుడు మోదీ

### అన్‌లీష్డ్' పుస్తకంలో బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్‌రిషి సునాక్ తనకు ద్రోహం చేశారని వెల్లడి

లండన్: అక్టోబర్ 14. (తరణం బ్యూరో) ప్రపంచదేశాల్లో మార్పును తీసుకు వచ్చే ఉన్నతమైన వ్యక్తి మోదీ అని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి నేత ఎంతో అవసరమని చెప్పారు. ఈ మేరకు 'అన్‌లీష్డ్' పేరిట బోరిస్ రాసిన తాజా పుస్తకంలో తన అభిప్రాయాలను వెల్లడించారు. త్వరలో యూకేలో విడుదల కానున్న ఈ పుస్తకంలో ఆయన తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీతో సమావేశమైన వివిధ సందర్భాల గురించి వివరించారు. మోదీతో తన మొదటి సమావేశాన్ని వివరిస్తూ.. ఆయనను కలిసినప్పుడు తాను అలౌకిక భావనకు గురవుతానని పేర్కొన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో మోదీ ఒకరని తెలిపారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందానికి(ఇదింకా అమల్లోకి రాలేదు) ఆయనే పునాది వేశారన్నారు. ఆయన కారణంగా నాకు పలువురు దూరమయ్యారు"2022లో నేను పలు వివాదాల్లో చిక్కుకున్నాను. వీటిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. కానీ.. రిషి సునాక్ నాకు ద్రోహం చేశారు. ఆయన కారణంగానే సొంత పార్టీ నేతలు కూడా నాకు దూరమయ్యారు" అని బోరిస్ జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన మాజీ భార్య మెరీనా వీలర్ సిక్కు వారసత్వ కుటుంబానికి సంబంధించిన వారని ఆయన వెల్లడించారు.రతన్ టాటా.. భారత్ గర్వించదగ్గ ముద్దుబిడ్డ: నెతన్యాహుటెల్అవీవ్: రతన్ టాటా..భారత్ గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని ఇజ్రాయెల్ ప్రధాన



మంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. టాటా మృతికి సంతాపం తెలుపుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. భారత్-ఇజ్రాయెల్ స్నేహబంధంలో టాటా కృషిని కొనియాడారు. "నేను, ఇజ్రాయెల్‌లోని అనేక మంది ప్రజలు రతన్ టాటా మృతికి సంతాపం తెలుపుతున్నాం. ఆయన భారత్ గర్వించదగ్గ ముద్దుబిడ్డ. ఇరు దేశాల స్నేహబంధంలో ఆయనొక ఛాంపియన్. రతన్ కుటుంబానికి నా సంతాపం తెలియజేయండి"అని ప్రధాని మోదీని నెతన్యాహు కోరారు.

# ఏపీలో వర్షాలు.. మెసేజ్‌లతో ప్రజలను అలర్ట్ చేయాలి

### చంద్రబాబు



అమరావతి: అక్టోబర్ 14 (తరణం బ్యూరో)రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని సీఎం చంద్రబాబు చెప్పారు. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాలపై కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సమీక్షించారు. వర్షాలపై ప్రజల మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపి అలర్ట్ చేయాలన్నారు. చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టిపెట్టాలని చెప్పారు. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. అప్రమత్తతతో ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి ప్రజల వినతులపై వేగంగా స్పందించాలని చంద్రబాబు తెలిపారు.ప్రకాశం, నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, వైఎస్సార్, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు సీఎంకు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు.

# బలమైన నాయకత్వంతో ఏపీకి మంచి రోజులు

### : డిప్యూటీ సీఎం పవన్

కంకిపాడు: అక్టోబర్ 14. (తరణం బ్యూరో)ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95.15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. "మా ఆకాంక్ష అంతా ఒక్కటే. రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలి. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని గట్టిగా కృషి చేశాం. బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయి. సంకల్పంతో ముందుకెళ్లాం.. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుంది. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చాం. రూ.4,500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నాం. పంచాయతీల్లో పనులపై డిస్‌ప్లే బోర్డులు ఉండాలి. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో



కనిపించాలి. మేం ఎంత పారదర్శకంగా ఉన్నా.. వ్యవస్థలో వ్యక్తులు కూడా బలంగా ఉండాలి. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం"అని పవన్ అన్నారు.

# తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

### . లొంగిపోయిన ప్రధాన నిందితుడు




అమరావతి: అక్టోబర్ 14. (తరణం బ్యూరో)తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య మంగళగిరి కోర్టులో లొంగిపోయాడు. ఆయన వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నాడు.గతంలో తెదేపా కార్యాలయంపై దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. చైతన్య.. వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడు.వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు తెదేపా కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. వైకాపా నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు. మరోవైపు ఈ కేసును వేగంగా విచారించేందుకు ఇటీవల సీఐడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కొన్ని సాంకేతిక కారణాలతో అప్పగించడంలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో మంగళగిరి పోలీసులు విచారణను కొనసాగిస్తున్నారు.

# ముంబయిలోకి ప్రవేశించే ఆ వాహనాలకు ఇకపై నో టోల్ ఫీజు



ముంబయి: అక్టోబర్ 14. (తరణం బ్యూరో)మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబయి నగరంలోకి ప్రవేశించే టోల్ ప్లాజాల వద్ద లైట్ మోటార్ వాహనాలకు ఇకపై టోల్ ఫీజు వసూలుచేయబోమని ప్రకటించింది.కార్లు, ఎస్‌యూవీలకు మాత్రమే ఈ నిర్ణయం వర్తిస్తుంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఇది అమల్లోకి రానుంది.మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే (%జవీ జుఎఖ్ష్త రాష్ట్రఅఅనవ%) నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. థానే నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న శిందే.. గతంలో చాలాసార్లు టోల్ వసూళ్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏక్‌నాథ్ శిందే ప్రభుత్వానికి ఇదే చివరి మంత్రివర్గ సమావేశం. ఇక మహారాష్ట్ర స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ఈ మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కన్నుమూసిన రతన్ టాటా గౌరవార్థం ఈ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారు. 'రతన్ టాటా స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ'గా దీనిని మార్చారు.ఆ ఐదు టోల్‌ప్లాజాల వద్ద..తాజా నిర్ణయంతో వాహనదారులకు ఐదు టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుముల నుంచి విముక్తి లభించనుంది. దహిసర్, ములుంద్, వాషి, ఐరోలి, తిన్హంత్ నాకాల్లో కార్లు, ఎస్‌యూవీలు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ ప్రస్తుతం టోల్ ఫీజుగా రూ.45 వసూలు చేస్తున్నారు. ముంబయి నగరంలోకి చిన్న వాహనాలతో ప్రవేశించే రోజువారీ ప్రయాణికులకు ఇది ఊరట కలిగించే నిర్ణయమని పలువురు పేర్కొంటున్నారు.

# ఆలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం

### కిషన్‌రెడ్డి



వరంగల్: అక్టోబర్ 14. (తరణం బ్యూరో)దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు.భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. "దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# హిట్ లిస్ట్‌లో సిద్ధిఖీ కుమారుడు

ముంబయి: అక్టోబర్ 14. (తరణం బ్యూరో)ఎన్సీపీ కీలక నేత, బాలీవుడ్ మిత్రుడు, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ (66)హత్యతో ముంబయి నగరం ఉలిక్కిపడింది.ఆ కేసును విచారిస్తోన్న పోలీసులకు మరో కీలక విషయం తెలిసినట్లు సమాచారం. ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రీ కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో పేర్కొన్నట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి.హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్ధిఖీ, ఆయన కుమారుడు ఉంటారని తమకు ఆదేశాలు ఇచ్చిన వ్యక్తులు చెప్పారని షూటర్స్ వెల్లడించారు. ఇద్దరిపైనా దాడి చేసే వీలులేకపోతే.. ఎవరు దొరికితే వారిని హత్య చేయాలని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్ధిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది.ముగ్గురు దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ



ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. ఇది ఒక కిరాయి హత్యని, వ్యాపార లావాదేవీల్లోగానీ, మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టుల్లో విభేదాలవల్లగానీ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సిద్ధిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశమున్న మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ హత్య కలకలం రేపుతోంది.

15.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/14/2024 6:35 PM Page 2



# అంజని శ్రీకరం బ్రోచర్ ఆవిష్కరణ

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





నెల్లూరు అక్టోబర్ 14(తరణం బ్యూరో )నెల్లూరు రూరల్ పెద్ద చెరుకూరు, సిరి గార్డెన్స్ బ్యాక్ సైడ్ అంజని శ్రీకరం బ్రోచర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.అంజని శ్రీకరం బ్రోచర్ ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. అంజని శ్రీకారం ఇన్వెట్స్ బై శ్రియ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్. ఈ సందర్భంగా ఆగస్టస్ మాట్లాడుతూ..అంజని శ్రీకరం లేఅవుట్ నెల్లూరుకు అతి తక్కువ దూరంలో, కస్టమర్స్ అతి తక్కువ ధరలో కొనే విధంగా అంజని శ్రీకరం లేఅవుట్ ఉందని తెలిపారు. ఈ లే అవుట్ ను ఎంతో అందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రియ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అతి తక్కువ ధరలకే టెంపుల్ సిటీ వెంచర్

-జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి.

-సకల సౌకర్యాలతో వెంచర్ సౌకర్యం.



నెల్లూరు అక్టోబర్ 14(తరణం బ్యూరో )ఒక్క ధనికులే కాక పేదవారు కూడా ఇంటి స్థలము కొనుక్కునేందుకు తమ టెంపుల్స్ సిటీ వెంచర్ అవకాశాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ మండలంలోని అలికేపల్లి నిర్వాహకులు వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండల టీడీపీ అధ్యక్షులు రాజా యాదవ్, మాట్లాడుతూ.. నెల్లూరు సిటీకి అత్యంత కోతబేటు దూరంలో వెంచర్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఒక ధనుకులే కాక పేదవారు కూడా ఈ వెంచర్ లో స్థలం ఉపయోగించి ఇల్లు కట్టుకోవడం వీలవుతుందన్నారు. అంతేగాక ఈ వెంచర్లు స్థలం కొనేందుకు బ్యాంకు ద్వారా కూడా సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కనుక ఈ వెంచర్ ప్రతి ఒక్కరు జిల్లా ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు. వెంచర్ల స్థలముకున్న వారికి విద్యుత్ సౌకర్యంతో పాటు పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలం మిగతా అన్ని సౌకర్యాలు పొందుపరచున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు పట్టణంలోని ప్రముఖులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోడూరు దుర్గాంబా దేవి సన్నిధిలో పుట్టా ప్రభాకర్ యాదవ్





బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 14(తరణం విలేఖరి) : మండలంలోని పలుగురాళ్ల పల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామ సమీపమున సగిలేరు ఒడ్డున వెలసి ఉన్న శ్రీ కోడూరు దుర్గాంబా దేవి అమ్మవారిని దసరా పండుగ మహోత్సవాల సందర్భంగా మైదుకూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ యాదవ్ మరియు వారి కుమారుడు పుట్టా వెంకట మధు కుమార్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ పెద్దలు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వృషభ రాజముల బండలాగు పోటీలను పుట్టా ప్రభాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, మేకల గంగయ్య, దేవినేని రమణారెడ్డి, డొల్లు చెన్నయ్య, కొండ రమణారెడ్డి, టీడీపీ నేతలు ఉన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో గ్యాస్ట్రో వైద్యశాల

-మధ్యతరగతి ప్రజలు అన్ని విధాల ఉపయోగించుకోవాలని

జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య

నెల్లూరు అక్టోబర్ 14(తరణం బ్యూరో )జిల్లా ప్రజలకు అందుబాటులో డాక్టర్ మధు గ్యాస్ట్రో హాస్పిటల్ తీసుకొని వచ్చారని ఈ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలను జిల్లాలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి పెంచలయ్య తెలిపారు. నెల్లూరు పట్టణంలోని విజయ మహల్ గేట్ అండ్ బ్రిడ్జి వద్ద నూతన ఆసుపత్రి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక నెల్లూరు పట్టణంలో 12 లక్షల మంది ప్రజలు ఉన్నారని జిల్లా మొత్తం మీద 26 లక్షల మంది ప్రజలు ఉంటున్నారని వీరందరికీ కూడా ఆస్పత్రిలో సేవలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో గ్యాస్ట్రో వ్యాధితో బాదుకుని బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ఆయన అన్నారు. అత్యధికమైన వసతులతో నూతన టెక్నాలజీతో ఈ ఆసుపత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఆస్పత్రిలో వివిధ భువన సముదాయాలను డాక్టర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖ వైద్యులతో పాటు అత్యధిక



సంఖ్యలో రోగులు కూడా పాల్గొని మొదటి రోజు వైద్య సౌకర్యం పొందడం జరిగింది. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధు తోపాటు. పట్టణంలోని సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. వచ్చిన ప్రజలు పలువురు సీనియర్ వైద్యులు డాక్టర్ మధుని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం బంధువులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ దినోత్సవం






కడప అక్టోబర్ 14 (తరణం క్రైమ్ రిపోర్టర్)ఆర్ టి ఐ దినోత్సవం ను మంగళగిరిలో రాష్ట్ర ఆర్.టి.ఐకమిషనర్లు సమక్షంలో ఘనంగా నిర్వాహిచారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఎఫ్ ఆర్ టి ఐ జిల్లాఅధ్యక్షులుతిరుమల రెడ్డి మంగళ గిరి ఆర్టిఐ కార్యాలయంలో రాష్ట్ర కమ్మిషనర్ చావాలి సునీల్ , మరియు రెహానా ,ఉదయ్ భాస్కర్ మరియు జాతీయ అధ్యక్షులు చంద్ర మోహన్ జాతీయ ఉపాధ్యక్షులు ప్రసాద్ రాష్ట్ర అన్ని జిల్లా లో ఉన్న జిల్లా అధ్యక్షులుకలసి కార్యాలయం లో కేకు కట్ చేశారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు తిరుమల రెడ్డి ఉపాధ్యక్షులు రాజు జిల్లా ప్రధాన కార్య దర్శి రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్య దర్శి కరీముల్లా జిల్లా సహా కార్యదర్శి వీర రెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా 34వ ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం

కను విప్పు లఘు చిత్రం విడుదల

రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి

మదనపల్లి అక్టోబర్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం స్థానిక జి ఆర్ టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి మేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులుముని గోపాలకృష్ణ, కోశాది కారి ఉస్మాన్ సాహెబ్, వెలుగు పాఠశాల కన్వినర్ భాగ్య లక్ష్మి, శకుంతలమ్మ, జగన్ మోహన్, కృష్ణ మూర్తి, గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య ప్రొఫసర్ శ్రీని వాసులు, డాక్టర్ గొల్ల పూడి తిరుపతో రావు ల ఆధ్వర్యం లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వయోవృర్థులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావును, మహబూబ్ బాష లను దుశ్యాలువ, పుష్ప గుచ్ఛం తో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ మరియు సభ్యులకు సన్మానించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ సమస్యలపై' కను విప్పు ' అనే లఘు చిత్రాన్ని, డైరెక్టర్ రాజా, కథా రచయిత కృష్ణ మూర్తి, లఘుచిత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి విడుదల చేశారు. అలాగే ప్రపంచ వయో వృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లా మరియు డివిజన్ లో వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆరు నెలలకు ఒక సారి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ చట్టం అమల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెట్టాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ కు రైల్వే రాయితీ






పునరుద్ధ రించాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర జాతీయ సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలన్నారు. 2007 చట్టాన్ని ప్రభుత్వాలు చిత్త శుద్ధితో అమలు చేయాలన్నారు. ప్రవిలేజ్ కమిటి మెంబర్ ధన లక్ష్మి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి కి 20 వేల విరాళం ఆంధజేశారు.

# పోలీసు ఆయుధగారంలో ఆయుధ పూజ

జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

దంపతుల ప్రత్యేక పూజలు



కడప అక్టోబర్ 14 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో విజయదశమి సందర్భంగా ఘనంగా ఆయుధ పూజ చేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా ప్రజలు మరియు పోలీసులు సుఖఃశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లా ఎస్పీ సతీమణి ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం పోలీసుఆయుధాగారంలోని పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే అన్నిరకాల ఆయుధాలకు.. వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, రాష్ట్ర పోలీసులు సంతోషంగా జీవించాలని.జిల్లా పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలన్నారు. ఆయు:రారోగ్యాలు, అభివృద్ధి జరగాలన్నారు. ప్రజలతో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు ఏ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, ఆర్.ఐ లు వీరేష్, టైటాస్, చిన్నచౌకు సి.ఐ తేజో మూర్తి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండలాగు పోటీలను ప్రారంభించిన పుట్టా ఆనంద్ యాదవ్

బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 14(తరణం విలేఖరి) : మండలంలోని పలుగురాళ్ల పల్లె పంచాయతీ కొత్తపల్లె గ్రామ సమీపమున సగిలేరు ఒడ్డున వెలసి ఉన్న శ్రీ కోడూరు దుర్గాంభా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీనియర్ వృషభరాజముల బండలాగు పోటీలను మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు సోదరుడు పుట్టా ఆనంద్ యాదవ్ సీనియర్ వృషభరాజముల బండలాగు పోటీలను ప్రారంభించారు. అనంతరం శ్రీ కోడూరు దుర్గాంబా దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో పుట్టా ఆనంద్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, చిలమల నారాయణ, చిలమల నాగయ్య, డొల్లు చెన్నయ్య, కొండ రమణారెడ్డి, దేవినేని రమణారెడ్డి, లగసాని నాగరాజు, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.





# ఆరోపణలు నిరాధారమైనవి

## ఇంటర్ ఆర్జేడీ రవి

కడప అక్టోబర్ 14(తరణం క్రైమ్ రిపోర్ట్) గత కొద్ది రోజుల నుంచి విద్యార్థి సంఘాలు తనపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, ఉన్నతాధికారుల సూచన మేరకే కాంట్రాక్టు లెక్చరర్లను సర్దుబాటు చేశానని ఇంటర్మీడియట్ ఆర్ జేడీ రవి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్ల పని సర్దుబాటుకు సంబంధించి కేవలం 8 జిల్లాలలో కలిపి 18 మం దిని మాత్రమే ఇంటర్ కమిషనర్ సూచనలలో ఖాళీగా ఉన్న వాటిలో పనిస ర్దుబాటు చేశానని తెలిపారు. అదికూడా స్పౌజ్, మెడికల్ సంబంధించి కాం ట్రాక్టు అధ్యాపకలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నామన్నారు. అది కూడా ఉ న్నతాదికారుల ఆదేశాల మేరకే చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో లక్షలు చేతులు మారినట్లు ఆరోపణల చేయడం అవాస్తవం అన్నారు. తను ఏ తప్పు చేయలేదన్నారు. ఎలాంటి విచారణకైనా సిద్ధమని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు

# అన్నదానం గొప్ప పుణ్య కార్యం

## ఎంపిపి ,రాజేంద్రనాథ్ రెడ్డి



వీరబల్లి అక్టోబర్ 14 తరణం విలేఖరివిజయదశమిపురస్కరించుకుని స్థానిక దుర్గమ్మ తల్లి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతు మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని దుర్గమ్మ తల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొనిఅన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని విజయదశమి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. అన్నదానం గొప్ప పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉ పయోగపడే మంచి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్ర రెడ్డి, ఆలయ ధర్మకర్త సచ్చిదానంద స్వామి, శ్రీనివాసులు రెడ్డి, నాగమల్ రెడ్డి, మోహన్,జగిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్విఘ్నంగా ముగిసిన దసరా ఉత్సవాలు

## పదవరోజు పవళింపు సేవలో అమ్మవారు.




అక్టోబర్ 14(తరణం విలేఖరి) రాజరాజేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పిడతల గోపాలకృష్ణ తెలిపారు. నవరాత్రి ఉ త్సవాల్లో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, చండీ హెూమము, నిర్వహించినట్లు ఆలయ ప్రధాన పూజారి గోపి స్వామి తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో వేలమంది అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి అలంకరణ చూసి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారని, 10వ రోజు అమ్మవారికి పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు, ఈ కార్యక్రమాలకు సహకరించినటువంటి దేవస్థాన కమిటీకి, దసరానవరాత్రుల ఉత్సవ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కార్తీకమాసంలో కూడా స్వామివారికి నిత్యభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

# హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన నేత

## అతికారి క్రిష్ణ



సిద్ధవటం అక్టోబర్ 14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలానికి చెందిన ప్రముఖ విద్యావేత్త బండారు రాజగోపాలయ్య తనయుడు బండారు బ్రిజేష్ కృష్ణ శ్రీ కృష్ణ డెంటల్ కేర్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకుడు అతికారి కృష్ణ తోపాటు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి సుబ్బారాయుడు ,మండల వైస్ ఎంపిపి మాస బాలకృష్ణ, మండల సీనియర్ నాయకుడు అతికారి చిన్న వెంకటయ్య, అవ్వారు రవిశంకర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి,టిడిపి అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, మాధవరం బూత్ కన్వీనర్ దేరంగుల శ్రీకాంత్, గూండ్ల నాగేంద్ర బాబు, గంగయ్య, మునిస్వామి, బాబి తదితరులు పాల్గొన్నారు

# ఎంఆర్ఎం మండీ లో దసర వేడుకలు

- ఎమ్మెల్యే చే మహిళల కు చీరలు పంపిణీ
- నూతనంగా ఏర్పాటు చేసిన మండిని ప్రారంబించిన ఎమ్మెల్యే
- ఘనంగా స్వాగతం పలికిన ముసలి కుంట నాగయ్య




మదనపల్లె అక్టోబర్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి పట్టణం స్థానిక నీరుగట్టు వారిపల్లిలోని టమోటా మార్కెట్ నందు ఎపి రజక సంఘాల రాష్ట్ర సమాఖ్యా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య ఎంఆర్ఎం మండీ అధినేత, టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా నిర్మించిన మండిని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే కి ముందుగా ముసలికుంట నాగయ్య కుటుంబ సభ్యులతో కలసి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండీలో పనిచేస్తున్న మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలు దసరా ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపు కున్నారున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. దశరా లో ముసలికుంట నాగయ్య సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందన్నారు. ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న నాయకుడు షాజహాన్ బాషా అని కొనియాడారు. ఆయన సారథ్యంలో తాము పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే తో పాటు అతిధులకు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్, ఖాసీం, ముద్దిమడుగు రామ్మూర్తి, అంబటి చలపతి, బాల, లక్ష్మీపతి,రామకృష్ణ, నరసింహులు,బాబు, హర్షిత,మోక్షిత ఎంఆర్ఎం మండీ హమాలీలు పాల్గొన్నారు.

# పండుగలా డాక్టర్ ఎన్.సేతు పుట్టినరోజు వేడుక

- ప్రముఖులచే శుభాకాంక్షలు వెల్లువ
- ది మదనపల్లి ప్రెస్ క్లబ్ చే సన్మానం



మదనపల్లి అక్టోబర్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ నందుగల విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సేతు జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. పుర ప్రముఖులు, నాయకులు, తల్లి తండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల చే శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి. ఆదివారం స్థానిక పాఠశాల ప్రాంగణం లో డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ఈ వేడుకలకు పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి దుశ్యాలువలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విజయ భారతి విద్యా సంస్థ ల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి,వారిని సన్మార్గంలో నడిపించి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అందరిని ఆప్యాయంగా కలుపు గొలుగా మాట్లాడటం తో పాటు పేద విద్యార్థులను అందుకోవడం లోను, సామాజిక సేవా కార్యక్రమాల్లోను అనుసరిస్తున్న విదనాలు అందరికి ఆదర్శం అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్ ఎన్.సేతు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో జరిగిన శ్రీనివాస కళ్యాణం ఆధ్యాత్మిక వాతావరనాన్ని తలపించింది. ఈ కార్యక్రమం లో కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి,సీడ్ మల్లికార్జున నాయుడు,యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,బర్నేపల్లి రవికుమార్,ఓసూరి కిరణ్ కుమార్,పూల నాగరాజు,బోడెం రాజశేఖర్,సాయి శేఖర్ రెడ్డి,కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ తో పాటు ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ మరియు సభ్యులు డాక్టర్ సేతుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# అత్యాధునిక వైద్య సేవలకు కేర్ ఆఫ్ అడ్రస్ ప్రైమ్ హాస్పిటల్

-నిష్ణాతులైన డాక్టర్ల టీమ్ నిరంతర పర్యేక్షణ
-అందుబాటులో లేటెస్ట్ మెడికల్ ఎక్యూప్మెంట్
-విలువలతో కూడిన వైద్యం
ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి





నెల్లూరు అక్టోబర్ 14(తరణం బ్యూరో )ప్రైమ్ హాస్పిటల్ అందించే వైద్య చికిత్సలు, ఇక్కడి అత్యాధునిక వైద్య పరికరాలు చూస్తుంటే చిన్నారులకు అనారోగ్య సమస్యలు ఎదురై అత్యవసర పరిస్థితులలో చెన్నైకు పోవాల్సిన అవసరం రాదన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న ప్రైమ్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆయన ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. చిన్న పిల్లలకు అందించే ట్రీట్మెంట్ గురించి ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన మెడికల్ టీమ్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, టి.వి నాగరాజు, కె.వి. అజిత్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ.. చెన్నైలో దొరికే ట్రీట్మెంట్ ఇక నుంచి మనకు నెల్లూరులో అందుబాటులో ఉంటుందన్నారు. కిడ్స్ కు సంబంధించి క్రిటికల్ ట్రీట్మెంట్ కు అవసరమయ్యే జర్మనీకి చెందిన డ్రాగర్ బేబీ లాగ్ వెంటిలేటర్స్, జపాన్ దేశానికి చెందిన నిహాన్ కోడాన్ వంటి లేటెస్ట్ ఎక్యూప్మెంట్ ఏర్పాటు చేసిన ప్రైమ్ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన కొనియాడారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఆపరేషన్ థియేటర్ వున్న ప్రైమ్ హాస్పిటల్ చిన్న పిల్లల హాస్పిటల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల పట్ల దయార్ద్ర హృదయంతో స్పందించాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉంటాయి

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె అక్టోబర్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో తొగటవీర క్షత్రియులు ఎల్లప్పుడు ప్రగతిపథంలో నడవాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆకాంక్షించారు. పట్టణం లో పదిరోజులు పాటు జరిగిన దేవీ నవరాత్రుల ఉత్సవాలు నీరుగట్టువారి పల్లెలోని చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో అట్టహాసంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య, గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపాధ్యక్షులు రామిశెట్టి నీలకంఠ,మోడెం సిద్ధప్ప,ఉప్పు రామచంద్ర,బండి నాగరాజు,జి.లక్ష్మీ నారాయణ,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),చౌడేశ్వరి యువజన సంఘం నాయకులు ఉప్పు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఆనవాయితీగా జరుపు కుంటూ వస్తున్నాని, అయితే ఈ ఏడాది అత్యంత వైభవంగా దసరా వేడుకలు నిర్వహించారన్నారని కితాబు నిచ్చారు. చౌడేశ్వరి యువజన సేవా సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు. అనంతరం తొగటవీర క్షత్రియులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సహక బహుమతులు అంద జేశారు. అంతే కాకుండా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు సభికులను ఆకట్టు కున్నాయి.అదేవిధంగా ముగింపు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకి చౌడేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు,తొగటవీర క్షత్రియ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కన్యక పరమేశ్వరి దేవి గ్రామోత్సవం

కమలాపురం , అక్టోబర్ 14.(తరణం విలేఖరి)కమలాపురంనగర పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు విజయదశమి సందర్భంగా అమ్మవారి బ్రహ్మోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఆదివారం సాయంత్రం మొదలైన అమ్మవారి గ్రామస్తులు సోమవారం తెల్లవారుజామునకు మురిసింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి గ్రామోత్సవాన్ని విజయవంతం చేశారు అదేవిధంగా భక్తులు అమ్మవారిని దర్శించి కాయ కర్పూరం సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు అదేవిధంగా స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణంలో దసరా ఉత్సవాల సందర్భంగా మహాకాళి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు రోజుకొక అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు చివరి రోజు విజయదశమి సందర్భంగా అమ్మవారి ప్రతిమను పురవీధులు గుండా ఊరేగించి అనంతరము పెన్నా నది సమీపంలోని కుందునదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# ఎమ్మెల్యే కృషితో చెరువులకు నీరు మళ్లింపు



కమలాపురం, అక్టోబర్ 14(తరణం విలేఖరి) ప్రజలకు రైతులకు సాగు తాగునీటికై పాపాగ్ని నది నుంచి కమలాపురం చదిపిరాల చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని మాజీ ఉప మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి రెడ్డి తెలిపారు ఆదివారం మండల పరిధిలోని లేటపల్లె గ్రామ సమీపంలో ఉన్న పాపాగ్ని నది నుంచి చదిపిరాల కమలాపురం చెరువుకు కట్టుకొమ్మ ద్వారా నీటిని మళ్ళించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి ఆయన తనయుడు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహకారంతో కమలాపురం చదిపిరాల గ్రామాల ప్రజలకు త్రాగు సాగునీటికై పాపాగ్ని నది నుంచి కట్టుకొమ్ము ద్వారా యంత్రాల సహాయంతో నీటిని మళ్ళిస్తున్నామన్నారు గత పది రోజుల క్రితం జీఎన్ఎస్ కాలవ ద్వారా మొయిలచెరువు గ్రామం నుంచి వంక ద్వారా వీఎన్ పల్లి మండలం అనిమెల గ్రామ సమీపంలో వంక ద్వారా పాపాగ్నదికి నీరుని విడుదల చేసిన విషయం తెలిసినదే ఆ నీరు పాపాగ్ని ద్వారా వృధాగా పోతుంది ఈ విషయం గ్రహించిన పుత్తా నరసింహారెడ్డి పు త్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహాయంతో జెసిపిలతో పాపాగ్ని లో వృధాగా పోతున్న నీరును కట్టవలు వేసి కట్టుకొమ్మకు నీరు విడుదల చేశామన్నారు దీంతో కమలాపురం చదిపిరాల చెరువు కింద దాదాపు 2000 ఎకరాలు సాగులోకి వస్తుంది అదేవిధంగా చదిపిరాల గొల్లపల్లి కమలాపురం గోపులాపురం మీరాపురం తదితర గ్రామాలకు త్రాగునీరు కూడా పుష్కలంగా ఉంటుంది ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు పుత్త కుటుంబ సభ్యులు ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్నారు రెండు చెరువులకు నీరు అందిస్తే రైతుల పంట సాగుకు ప్రజల త్రాగు నీటి కోసం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు చదిపిరాల కమలాపురం చెరువులకు నీరు వస్తుందంటే వారి కృషి ఫలితమే అన్నారు ఈ రోజు చేరులకు నీరు కట్ట వేస్తున్నాము ఈ ప్రాంతం లోని రైతులు చుట్టూ పక్కల బోరల్లకు నీరు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో పాపగ్ని నీరు మళ్లించి తిరిగి చెప్పిన మాట ప్రకారం ,రైతుల కు ఉపయోగపడుతున్నారు – అని వారు ఆనందంతో కేరింతాలు కొడుతున్నారు – అని వివరించారు ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులు ప్రజల కష్టాలను గుర్తించి వారు అడగకముందే స్పందించి ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు పుత్త కుటుంబం మాట ఇచ్చిందంటే నెరవేస్తుందని ఇదే నిదర్శనమని వారు తెలిపారు అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజాసేవ ధ్యేయంగా పుత్తా కుటుంబం చేస్తుందని వారు తెలిపారు కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కృషి చేస్తున్నారని అందుకు ఆయనకు అండగా ప్రజలందరూ నిలవాలని వారు తెలిపారు

# అత్యాధునిక వైద్య సేవలను ఉపయోగించుకోండి

- ప్రముఖ వైద్యులు సందా సూర్య ప్రకాష్
- శ్రీ సత్య సాయి గోకుల్ డెంటల్ డిజిటల్ క్లినిక్ ప్రారంభం
- ప్రారంభకులు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి పొలిటి బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి ,కర్నూలు మాజీ ఎంపీ సంజీవ్ కుమార్

కడప అక్టోబర్ 14 – (తరణం విలేఖరి),స్థానిక గోకుల్ కాంప్లెక్స్ నందు శ్రీ సత్య సాయి గోకుల్ డెంటల్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ప్రారంభమైంది.ఆదివారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి,కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా డాక్టర్ సందా సూర్య ప్రకాష్ అత్యాధునిక దంత వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి పునర్నిర్మాణంలో భాగంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీ సత్య సాయి గోకుల్ డెంటల్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలు ఆధునిక దంత వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గోకుల్ డెంటల్ క్లినిక్ ఛైర్మన్ డా.సందా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో ఎండోడాంటీ,ఆర్థోడాంటీ,ప్రోస్టోడాంటీ,పెరియోడాంటీ, రూట్ కెనాల్ ట్రీట్మెంట్, డెంటల్ ఇంప్లాంట్స్ తదితర అన్ని వైద్య చికిత్సలు అందుబాటులో



ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత,ఫీ రీయింబర్స్మెంట్ సదుపాయాలు ఉన్నాయని వివరించారు.అంతేకాకుండా ఆధునికమైన డెంటల్ స్కానింగ్, డిజిటల్ ఎక్స్ రే సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ ఎంపీ సంజీవ కుమార్, ప్రముఖ వైద్యులు సందా మహాలక్ష్మీ,సందా ఉ పజ్ఞ,మామిళ్ళ హరీష్, సందా ఆకాష్, కావ్య, సాయిదేవ స్మిత, నాజిముద్దీన్, సాయి ప్రసాద్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో జై శక్తీ సేవా సంఘం "దుర్గమ్మ" నిమజ్జనోత్సవం



(అనకాపల్లి.అక్టోబర్14, తరణం ప్రతినిధి)పట్టణంలో దసరా మహోత్సవాలు అంబరాన్ని అంటాయి.మునుపెన్నడూ లేని విధంగా పట్టణంలో భారీ ఎత్తున దేవి నవరాత్రులు పురస్కరించుకొని అమ్మవారు విగ్రహాలను నెలకొల్పి మండపాలను సుందరంగా తీర్చిదిద్ది,నిత్య పూజలు, భజనలు,భక్తి పాటలతో దుర్గాదేవికి మొక్కులు సమర్పించుకున్నారు,ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక గవరపాలెం దాసరిగెడ్డ రోడ్డులో గల శ్రీ బాల గౌరీ పరమేశ్వరుల సేవా సంఘం,శ్రీ నూకంబికా స్ట్రీట్ కమిటీ ఆధ్వర్యంలో జై శక్తీ సేవా సంఘం కమిటీ సభ్యులు దశరా మహోత్సవం నవరాత్రులు అత్యంతంగా ఘనంగా నిర్వహించారు,ఈ సంవత్సరం 25,వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో శరన్నవ రాత్రి దసరా మహోత్సవాలు,ప్రత్యేక పూజలు,అంగ రంగ వైభవంగా జరిగాయి.భక్తులు అమ్మవారిని సుందరంగా అలంకరణ గావించి వేను పై ఆశీనులు చేసి భక్తి శ్రద్ధలతో భక్తి పాటలు,భజనలతో పిల్లలు ఆట పాటలతో పుర వీదులు గుండా ఊరేగించి ఆనందోస్సవంతో నిమజ్జం చేసారు,ఈ సందర్భంగా దసరా నవరాత్రులు కమిటీ అధ్యక్షులు సూరిశెట్టి గణేష్ మరియు సభ్యులు ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన శ్రీ కనక దుర్గమ్మకు భవానీలు,భక్తులు భక్తి శ్రద్ధలతో నిత్యపూజలు ఘనంగా నిర్వహించారు, శాశ్వత పూజారి సూరిశెట్టి నూక అప్పారావు మాట్లాడుతూ శివప్రదమైన దుర్గమ్మ ను దర్శించుకుంటే సర్వ శుభాలు కలుగుతాయని తెలిపారు.ఈ నవరాత్రుల ఆలయం వద్ద, దీపారాధన,ఉట్టి కొట్టడం,అన్నసమారాధన, ఆటలు పోటీలు,భక్తి చిత్రాలు ప్రదర్శన మరియు కుంకుమ పూజ లు,మహిళా భక్తులు లలితా సహస్రణామం,మణి దీప వర్ణన భక్తి ప్రపత్తులతో నిర్వహించారు,శరన్నవరాత్రి ఉత్సవాలను విజయ వంతం చేసిన భక్తులకు,స్థానిక ప్రజలకు,విరాళ దాతలకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవం విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ముఖ్య ప్రోత్సాహకులకు వీధి పెద్దలు భక్తులు దుస్సాలువ మరియు కండువాలుతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో శ్రీ బాల గౌరీ పరమేశ్వరుల సేవా సంఘం అధ్యక్షులు సూరిశెట్టి దేవి మహాలక్షి నాయుడు, ప్రోత్సాహకులు బీమరశెట్టి నూకేష్,ఆలయం లైటింగ్ దాత మళ్ల చిరంజీవి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కంకైర్యంలో అర్చకులకు పెద్దపీట వేయడం. హర్షనీయం

**పిడతల గోపాలకృష్ణ.**
**కడపజిల్లా అర్చక, పురోహిత సంఘం అధ్యక్షులు.**



కడప, కార్పొరేషన్.అక్టో బర్ 14 (తరణం విలేఖరి): ప్రతి ఆలయంలో ఆగమ వైదిక కమిటీ ఏర్పాటు హర్షణీయ అని కడప జిల్లా అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు పిడ తల గోపాలకృష్ణ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ జీఓ నెం. 223/2024 తేది. 09/10/2024.ను విడుదల చేసిందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, ఈవోలు ఇతర ఏ ప్రభుత్వ అధికారి కూడా హిందూ దేవాలయాల్లోని ఆగమాలు ఆచారాలు, సంప్రదా యాలల్లో జోక్యం చేసుకోవద్దు అని తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. వైదిక నిర్ణయాల కోసం ప్రతి ఆలయంలో ధార్మిక కమిటీని వైదిక కమిటీనిఏర్పాటు చేయాలని తెలిపారు. కమిటీ నిర్ణయాలు కుదరకపోతే పీఠాధిపతులతో కలసి నిర్ణయాలు తీసుకో వాలని కమిషనర్ ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు అన్ని ఆలయాల ఈవోలకు ఆదేశాలు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలస్యంగా అయినా మంచి నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమని గోపి స్వామి విలేకరుల సమావేశంలో అన్నారు.

# దానధర్మాలు చేయండి

- దైవ అనుగ్రహం పొందండి
- నిరుపేదలను ఆదుకోండి
- ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం
- పురాతన గ్రంథాలలోని దానధర్మాల ఉదాహరణలు వెల్లడి
- నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుబహాన్



ఒంటిమిట్ట అక్టోబర్ 14 తరణం విలేఖరి ఒంటిమిట్ట గ్రామ శివారులో ఉన్న నూరుల్లా ఇస్లాం టెస్ట్ నందు ఆ సంస్థ అధినేత అద్బుల్ సుహాన్ నిరుపేదలకు,వికలాంగులకు, మౌజనులకు శనివారం ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థికంగా వారికి పింఛన్లు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధనవంతులు దానధర్మాలు చేసి దైవ అనుగ్రహం పొందాలని, నిరుపేదలకు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి అండగా నిలబడి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. పురాతనమైన ఆయుర్వేద ఔషధాల మందులు వాడినచో సర్వరోగ వ్యాధులు నయమవుతాయని తెలియజేశారు. వికలాంగులు వయోవృద్ధులు, అంగవైకల్యం గల చిన్నారులు ఎవరైనా కూడా నిరుపేద కుటుంబాలు కలిగిన వారు ప్రభుత్వం నుండి పింఛను తీసుకోకుండా ఉన్న కుటుంబాలకు వారికి మా సంస్థ తరపున ఆర్థికంగా నిలబడతామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ధనవంతుడు, విద్యావంతులు, మేధావులు ఆర్థికంగా వారిని ఆదుకోవాలని అన్నారు. నిరుపేదలకు దానం చేసిన ప్రతి ఒక్కరికి సకల దేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త దాన ధర్మాలను గురించి, ఆయన ఎలా పేదలను ఆదుకున్నారో ఉదాహరణలతో వారు వివరించారు.

# మంత్రి మండిపల్లి కి ఘన సన్మానం



ఒంటిమిట్ట అక్టోబర్ 14 తరణం విలేఖరి ఆళ్లగడ్డ పట్టణంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణానికి మంత్రి వచ్చిన సందర్భంగా అతని సమీప బంధువు ఇచ్చిన విందు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మంత్రి అభిమానులు జిల్లా వ్యాప్తంగా హాజరుకోవడం జరిగింది. ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మంత్రికి శాలువా కప్పి గజమలు వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ శివకుమార్, మోదుగుల నరసింహులు, మామిళ్ళ శ్రీహరి, అడ్వకేట్ ఆదినారాయణ రావు, బివి రమణ, మామిళ్ళ రామకృష్ణయ్య,చెర్లోపల్లి రమణారెడ్డి, మలకాటి పల్లి శ్రీనివాసులురెడ్డి, చిన్న కొత్తపల్లి కాంట్రాక్టర్లు నంద్యాల వెంకటేష్, తమ్మిశెట్టి మధుసూదన్, ఓవర్ మహేంద్ర, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

15.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/14/2024 6:35 PM Page 5



# అమీన్ పూర్ లో ఘనంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

## ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల ..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం శ్రీ దేవి శరన్నవ రాత్రులను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలచే కోలాటాలు, యువకుల నృత్యాలతో శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా చైర్మన్ టిపిఆర్ మాట్లాడుతూ..అమ్మవారి చల్లని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆప్షన్ నెంబరు, పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీనగర్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు పాల్గొన్న..వి పూజిత జగదీశ్వర్ గౌడ్, భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిదిలో గల నేతాజీనగర్ కాలనీలో మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగినాయి, ముఖ్య అతిథిగా పాల్గొన్న హఫీజ్ పేట్, మాదాపూర్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బతుకమ్మ సంబరాలలో చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను కాలనీలోని మహిళలందరూ కాలనీ మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ చాలా పెద్దదిగా ఉంటుంది. ఇదే రోజు దుర్గాష్టమి పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది అష్టమి, నవమి ఒకే రోజు వచ్చాయి. సద్దుల బతుకమ్మ రోజు ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా పెట్టుకుంటారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు. తొమ్మిది రకాల నైవేద్యాలు గౌరీదేవికి సమర్పిస్తారు. అనంతరం ఆడవాళ్ళు తలల మీద బతుకమ్మలు పెట్టుకుని కాలనీ చౌరస్తాలో ఉంచి వాటి చుట్టూ చేరి ఆడిపాడతారు. చీకటి పడే వరకు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు అని అన్నారు. అనంతరం పోయి రావే అంటూ వెంట తీసుకొచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత వెంట తెచ్చుకున్న లడ్డూ నైవేద్యాలను ఒకరికొకరు ఆనందంగా పంచుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల పులిపాటి శ్రీనివాస్, రాగం దయాకర్ యాదవ్, అమర్, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, లాల్ రెడ్డి, అంజిరెడ్డి, సత్యమ్మ, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్ప రెడ్డి, వెంకన్న, గంగమ్మ, సౌజన్య, లక్ష్మి, కావ్య రెడ్డి, ఐశ్వర్య, కృష్ణవేణి, యాదమ్మ, కమలమ్మ, నీలమ్మ, లక్ష్మమ్మ, యువజన నాయకులు రాజు, లవన్ చారి, అశోక్, సాయి చరణ్ పైల్వాన్, బొంగు సైదులు యాదవ్, నరేందర్ గౌడ్, అంజలి భాయ్, కావేరి, కస్తూరి, కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళా సంఘం నాయకురాలు, యువజన నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనాధ బాలుడికి ఆశ్రమం కల్పించిన జిల్లా బాలల పరిరక్షణ సమితి




నిర్మల్ అక్టోబర్ 14(తరణం బ్యూరో ) చిన్నప్పుడే అమ్మానాన్నలను కోల్పోయి అనాధగా తిరుగుతూ మేనమామతో వివిధ ప్రాంతాల్లో బిక్షాటన చేస్తున్న అనాధ బాలుడిని నిర్మల్ జిల్లాబాలల సంరక్షణ సిబంది వెలుమల కుమార్ వయసు 8 ని బొప్పరం గ్రామంలో 1098 చైల్డ్ సిబ్బంది చేరదీసి బైంసా పట్నంలోని వివేకానంద ఆవాస కేంద్రం లొ ప్రవేశం కల్పించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు ఎండి వహీద్ సభ్యులు శ్రీలత సైమాన్ సుందర్ అనిల్ కుమార్ దేవి మురళి సగం రాజు శ్రీనివాస్ శైలజ లక్ష్మణ్ కరుణ శ్రీ నల్ల గంగాధర్ సుప్రియ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు ఎట్టకేలకు అనాధ బాలుడికి ఆశ్రయం కల్పించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు

# మహిళా కార్యకర్తలకు దసరా కానుకగా 18 మందికి ఎలక్ట్రికల్ స్కూటీలు అందజేసిన కార్పొరేటర్

## మెట్టు కుమార్ యాదవ్ కృషిని గుర్తించిన కార్పొరేటరు కు కృతజ్ఞతలు తెలిపిన మహిళా కార్యకర్తలు



పఠాన్ చేరు, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ పఠాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ 18 మంది బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను ఉచితంగా అందజేశారు. పార్టీ ఎదుగుదలకు కృషిచేసిన మహిళా కార్యకర్తలకు దసరా కానుకగా 18 టీవీఎస్ ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటీలను శనివారం తన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ..పార్టీ ఎదుగుదలకై నిరంతరం కృషి చేసిన కార్యకర్తలు దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని, తన సొంత నిధులతో ద్విచక్ర వాహనాలు ఇప్పించినట్లు తెలిపారు. పార్టీ ఎదుగుదలకై అహర్నిశలు కష్టపడ్డా ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఉచితంగా అందుకున్న మహిళలు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు, ఎంతో శ్రమించామని, అయినప్పటికీ ఎవరు సరైన గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. పార్టీ కోసం తాము చేసిన కృషిని గుర్తించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ 18 మంది మహిళా కార్యకర్తలకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల ను అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. దీంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ వాహనాల వాడకంతో పార్టీ కోసం ఇంకా ఎక్కువగా పనిచేయడానికి వీలవుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ లో అంగరంగ వైభవంగా దసరా సంబరాలు

## భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొన్న. .చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి




పఠాన్ చేరు, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ దసరా పండుగను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్ పూర్ చెరువు కట్టపై దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. తెలంగాణ కళాకారుడు బిత్తిరిసత్తి, ప్రముఖ గాయని మంగిలి, ఇంద్రావతి, నిర్వహించిన పలు కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి మాట్లాడుతూ..చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ చేరు లో ఘనంగా దసరా సంబరాలు..కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ పుర ప్రముఖులు మైత్రి మైదానంలో జరిగిన మహిషాసుర దహనానికి భారీగా తరలి వచ్చిన..ప్రజలు



పఠాన్ చేరు, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ దసరా పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు పఠాన్ చేరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో శనివారం సాయంత్రం దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన దసరా సంబరాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిర్వహించి న ధ్వజారోహన కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంస్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో మహంకాళి సేవా సమితి నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. మహిషాసుర దహన కార్యక్రమాన్ని విచ్చేసిన పట్టణ ప్రజలకు మైత్రి మైదానం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పఠాన్ చేరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేశ్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, కార్మిక నాయకుడు నర్రా బిక్షపతి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి

## శక్తి స్వరూపిణి ఆయుధపూజ,బతుకమ్మకు ప్రత్యేక పూజలు జిల్లా ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ అక్టోబర్ 14(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా శక్తికి రూపమైనటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారం లొ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మకు సంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక



పూజలు జరిపారు అనంతరం పోలీస్ పెట్రోల్ పంప్ లో కూడా జిల్లా ఎస్పీ పూజ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ పంపు 20 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కాకుండా అందరి విజయ దశమి బోనస్ ను ఎస్పీ స్వయంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా పోలీసులుకు ప్రజలకు విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్య నారాయణ, ఎఎస్పీ అవినాష్ కుమార్ ఇన్సపెక్టర్లు ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, రామ కృష్ణ, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రాంనిరంజన్, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్ఐ లు, సాయుధ ధళా పోలీస్ సిబ్బంది తదితరులు

# రవీందర్ బాగున్నావా..మీ కార్యక్రమాలు బాగున్నాయి

## మంచి భవిష్యత్ ఉంది.. ప్రజల్లో ఉంటూ సమస్యలపై పోరాటం చేయు
## భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ కు కేసీఆర్ ప్రశంసలు
## జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కేసీఆర్ ను కలిసిన..రవీందర్ యాదవ్
## కష్టపడిన ప్రతివారికి పార్టీలో గుర్తింపు దక్కుతుందని హామీ



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్..తన జన్మదినం సందర్భంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాలు చాలా బాగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. రవీందర్ యాదవ్ కు బర్త్ డే విషెస్ తెలిపి, శాలువాతో కేసీఆర్ సన్మానించారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న తీరును, శేరిలింగంపల్లిలోని పార్టీ వివరాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాల్లో ముందు ఉండటంపై కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని కేసీఆర్ వెల్లడించారన్నారు. ప్రతి ఏడాది లాగే తమ అధినేత కేసీఆర్ ను కలిసి, తన జన్మదినంను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. శేరిలింగంలపల్లిలో ఎంత మంది నేతలు పార్టీని వీడిన వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో పార్టీని గెలిపిస్తామని, ప్రజల తరుపున పోరాటం కొన సాగిస్తామని వెల్లడించారు. త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్



నిర్మల్ అక్టోబర్ 14(తరణం బ్యూరో ) ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ



ఖానాపూర్ అక్టోబర్ 14(తరణం బ్యూరో ) విజయదశమి దసరా సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధాల పూజ వేద పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి నిర్వహించారు ఈ కార్యక్రమం లో సీఐ సైదా రావు ఎస్ ఐ గైక్వాడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ప్రతి యేటా జరిగే సంప్రదాయం లో బాగంగా పూజలు నిర్వహించినట్లు సీఐ సైదా రావు తెలిపారు

# సమగ్ర కుల గణనకు ప్రభుత్వం జీవో జారీ చేసినందుకుహర్షం వ్యక్తం చేసిన..బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర కుల గణన జరపాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామ ని తెలియజేశారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలకు సమగ్ర కుల గణన జరపాలని జీవో జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ కులగణన చేపట్టాలని చేసిన ఇన్నేళ్ల మా పోరాటాలకు ఫలితం దక్కింది మొత్తానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేయడానికి జీవో విడుదల చేయడం శుభ పరిణామం. ఈ పోరాటంలో మేము భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. సమగ్ర కుల గణన జరిగి అన్ని రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించా లని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో రుణాల పంపిణీ

## లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్




నిర్మల్ అక్టోబర్ 14(తరణం బ్యూరో )స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో రుణ వితరణ.సోమవారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పలువురు ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో ముద్ర, స్టాండప్ ఇండియా పథకాల లో భాగంగా లబ్ధిదారులకు 12 ఆటోలు, మూడు కార్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నరసింహ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, లబ్ధిదారులు, బ్యాంకు అధికారులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మానికి నిలయుం భారత దేశం విశిష్ట

## అతిథి అప్పల ప్రసాద్







ఖానాపూర్ అక్టోబర్ 14(తరణం బ్యూరో ) సనాతన ధర్మానికి సాంప్రదాయానికి భారతదేశం నిలయమని ఒక రాముడు ఒక కృష్ణుడు నడయాడిన దేశం భారతదేశ మనీ విశిష్ట అతిథి విశ్వహిందూ పరిషత్ ప్రముక్ అప్పల ప్రసాద్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం జరిగిన దసరా ఉత్సవాల్లో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వెడమ బోజ్జు పటేల్ మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు మంత్ర రాజ్యం సురేష్ శెట్టి శ్యామ్ రావు వ్యవస్థాపకులు అల్లాడి బుక్క వెంకటేశ్వర్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిసి రాజన్న పాల్గొన్నారు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ధర్మం నీతి నిష్ఠ పాటిస్తున్న ఒకే ఒక మతం హిందూ మతం అన్నారు హిందూ మతం కాదని సనాతన ధర్మం అని దీన్ని అందరూ కుల మతాల కతి తంగా పాటించాలని ప్రసాద్ కోరారు అన్నదమ్ముల భార్య భర్తల తల్లిదండ్రుల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన దేశం భారతదేశమన్నారు ప్రచ్ఛత్త దేశంలో సంస్కృతి సాంప్రదాయాలను మంటగలిపి వావి వరసలు లేకుండా మెలిగి విచ్ఛిన్నం అవుతున్నారన్నారు ధర్మాన్ని నమ్మిన రాముడు కలియుగ దేవుడైతే గోవుల కాచిన గోపాలుడు శ్రీకృష్ణుడు దై ధర్మాన్ని కాపాడాడని వీరి నడిచిన బాటలో నడిచి సాంప్రదాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారత దేశ పౌరులపై ఉందని అన్నారు ఎవరి ధర్మాలను వాళ్ల పాటిస్తూ పర ధర్మాలపై విరుచుకు పడరాదని హితువు పలికారు రావణాసురుడు దళితుడు కాదని బ్రాహ్మణుడని ధర్మాధర్మాలకు ఒకే కులం ఒకే కుటుంబం అవసరం లేదని దాన్ని విడదీస్తూ విభజిస్తున్న వారికి బుద్ధి చెప్పాలన్నారు కుటుంబంలో కులంలో మతంలో ఎవరు చేసినా తప్పు తప్పేనని అన్నారు ఒక స్త్రీ వ్యామోహం రావణాసురుని అంతమొందించే వరకు యుద్ధం జరిగిందని అన్నారు స్త్రీని తల్లిగా చెల్లిగా అమ్మగా అక్కగా ఇల్లాలుగా ఎక్కడైతే ప్రేమించబడుతుందో ఆ దేశం సౌభాగ్యంతో ఉంటుందని ఆ సంస్కృతి ఒక్క భారతదేశంలోనే ఉందని తెలిపారు అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో 2023 సంబంధించిన వినాయక చవితి ఉత్సవాల గాను ప్రథమ ద్వితీయ బహుమతులు పద్మావతి నగర్ సుభాష్ నగర్ అంబేద్కర్ నగర్ యువజన సంఘాలకు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రిరాజ్యం పర్యవేక్షణలో స్థానిక ఎమ్మెల్యే వెద్మ బొజ్జు మున్సిపల్ చైర్మన్ సత్యం విశిష్ట అతిథి ప్రసాద్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు అనంతరం కన్నుల పండుగ రావణ దహన కాష్టం అశేష జన వాహిని లో అత్యంత వైభవంగా జరిగింది సంస్కృత కార్యక్రమాలు ప్రజల్ని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ సైదారావు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా జరగడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందికి హిందూ ఉత్సవ సమితి కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14(తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కలవడానికి వచ్చిన వారందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఆశీర్వదించిన అందరికి కృతజ్ఞతలునా జన్మదినం సందర్భంగా నాపై మీరు చూపిన ప్రేమ, ఆప్యాయతలు, మీ దీవెనలు మరవలేనిది ఈ అభిమానం, ఆప్యాయత, ప్రేమ ఎల్లప్పుడూ నాపై ఇలాగే కొనసాగాలని మనసారా కాంక్షిస్తున్నాను. మీరు చేసిన దీవెనలు నాకు శ్రీరామరక్షగా భావించి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పూర్వికుల సంప్రదాయాన్ని తూచా తప్పకుండా పాటించాలి

## మహిళలు బతుకమ్మకు డీజే వాడొద్దు,
## ఎమ్మెల్యే వేదమ బొజ్జు పటేల్
## ఎమ్మెల్యే ప్రసంగం భేష్

ఖానాపూర్ అక్టోబర్ 14(తరణం బ్యూరో ) పూర్వికుల సాంప్రదాయాన్ని తూచా తప్పకుండా పాటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమా బుజ్జి పటేల్ అన్నారు దసరా ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ జూనియర్ కళాశాల రామ్ లీలా మైదానంలో రాహన దహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు హిందూ ఉత్సవ సమితి అత్యంత వైభవంగా ప్రతి ఏటి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అధ్యక్షులు మంత్రి రాజాం సురేష్ కార్యదర్శి శెట్టి శ్యామ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు మునిసిపల్ చైర్మన్ రాజుల సత్యం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిసి రాజన్న లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను ఈ తరం పాటించడం లేదని పూర్వీకులు అమ్మమ్మ నాన్నమ్మలు పాటించిన ధర్మాలను యువత స్ఫూర్తిగా తీసుకొని కాపాడాలని అన్నారు బతుకమ్మ పండుగ మహిళలకు సాంప్రదాయంగా బతుకు నిచ్చే బతుకమ్మగా గౌరమ్మను పూజించే క్రమం తప్పిపోయిందని వినసొంపుగా బతుకమ్మ ఉయ్యాలో పాటలు అమ్మమ్మ నానమ్మల దశలో ఉన్నవి నేడు డీజే డాన్సులకు పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు గత దశాబ్దంగా ఈ సంస్కృతిని గత పాలకులు సాంప్రదాయాన్ని బతకమ్మ ఉత్సవాల్ని బజారుకీర్చారని ఆరోపించారు శాంతి సౌభాగ్యాలు పసుపు కుంకుమలు గౌరమ్మ దేవతార ఆరాధనగా కొలిచే బతుకమ్మ పండుగను బ్రతికించాలన్నారు ఏ కులమైనా ఏ మతమైనా తమ సాంప్రదాయాన్ని పాటించాలని కోరారు కులం మతం ముసుగులో ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు అత్యంత సాంప్రదాయంగా కార్యక్రమాన్ని రూపొందించిన హిందూ ఉత్సవ సమితిని ఆయన అభినందించారు ఇలాంటి సాంప్రదాయాన్ని ప్రతి ఏటా జరుపుకోవాలని కోరారు సాంప్రదాయం సిద్ధాంతం కట్టుబడి క్రమశిక్షణ గురించి ఎమ్మెల్యే బొజ్జో పటేల్ ప్రసంగాల్లోని మాటలు సబికుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి

# దున్నుతల వివాహానికి హాజరైన ప్రముఖులు

- రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు
- రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి





ఒంటిమిట్ట అక్టోబరు 14 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల టిడిపి యువ నాయకుడు దున్నుతల రఘురాం రెడ్డి అన్న కుమార్తె అనూష వివాహము కడప టీటీడీ కల్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, సౌభాగ్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించామన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు డాక్టర్ శివకుమార్, మోదుగుల నరసింహులు, అడ్వకేట్ ఆదినారాయణ రావు, మామిళ్ళ రామకృష్ణ, వినోద్ రెడ్డి, రేవిళ్ళ బాలమున్నయ్య, బీసీ నాయకులు నంద్యాల వెంకటేష్, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రిష్ణ డెంటల్ కేర్ ప్రారంభం

**- ముఖ్య అతిథులు కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, జనసేన సలహాదారులు పీవీఎస్ మూర్తి,**

కడప అక్టోబర్ 14 – (తరణం విలేఖరి),నగరంలోని సి.ఎస్.ఐ చర్చి ఎదురుగా ఆదివారం "శ్రీ క్రిష్ణ డెంటల్ కేర్" ను ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి, జనసేన సలహాదారులు పివిఎస్ మూర్తి లు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక వసతి సౌకర్యాలతో వైద్య సేవలను సొంత భవనంలో శ్రీ క్రిష్ణ డెంటల్ కేర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ బండారు బ్రిజేస్ కృష్ణ సేవలు అభినందనీయమన్నారు డాక్టర్ బండారు బ్రిజేష్ క్రిష్ణ జిల్లా ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ప్రముఖ దంత వైద్య నిపుణులు డా.బండారు బ్రిజేష్ క్రిష్ణ మాట్లాడుతూ అన్ని రకాల దంత వైద్య సమస్యలకు అత్యాధునిక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.తమ హాస్పిటల్ లో డెంటల్ కాస్మెటిక్, లేజర్ ట్రీట్మెంట్ తదితర సౌకర్యాలున్నాయన్నారు.అత్యంత నాణ్యత, మన్నికైన ఇంప్లాంట్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వి.ఎస్ అమీర్ బాబు,,బండారు రాజగోపాలయ్య, పసుపులేటి అనసూయ దేవి, ప్రముఖ వైద్యులు గోగు హిమశ్వేత, బండారు శ్రావణి, క్రిష్ణ.ఎం.వెంకటేశ్వర్లు స్నేహితులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా విజయ దుర్గ అమ్మవారి గ్రామోత్సవం

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

సిద్ధవటం అక్టోబర్ 14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి)సిద్దవటం మండలం ఉప్పరపల్లి పంచాయతీ సాయి నగర్లోని భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు 10 రోజుల పాటు ఘనంగా జరిగాయి.అందులో భాగంగా 11 వ రోజు విజయదుర్గ అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.విగ్రహదాత పుత్తా రామభద్రయ్య,టీడీపీ సీనియర్ నాయకులు పుత్తా బాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 10 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 11 వ రోజు విజయదుర్గ అమ్మవారిని పాత మాధవరం బ్యాక్ వాటర్లో నిమజ్జనం చేశారు.గ్రామోత్సవం సందర్భంగా మహిళలు నిర్వహించిన కోలాటం కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నారులు వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రామభద్రయ్య కుమారులు పుత్తా నాగభూషణం,పుత్తాబాబు వారి కుటుంబ సభ్యులు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు సమకూర్చారు. ఈ సందర్భంగా పి. ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్తా బాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా సాయినగర్ లో విజయదుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందన్నారు ఈ ఈ ఉత్సవాలతో ఆరో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయన్నారు ఉత్సవాలకు సహకరించిన భక్తులకు మరియు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు



# నూతన వస్త్రాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే, వైసీపీ నేతలు





సిద్ధవటం అక్టోబర్ 14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ రహదారి కొత్త మాధవరంలో 1,2,3 వార్డుల గ్రామ సర్పంచి చేపూరి ఓబయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జస్విత హ్యాండ్లూమ్స్ ను రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష,కడప మేయర్ సురేష్ బాబు,వైసీపీ మండల ఇన్చార్జి మేడ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వస్త్ర దుకాణంలో కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేవూరి ఓబయ్య మాట్లాడుతూ మా ఆహ్వాని మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సిద్ధవటం,ఒంటిమిట్ట వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి**



అన్నమయ్య అక్టోబరు 14( తరణం బ్యూరో)రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. పల్లె పండుగ వారోత్సవాల లో భాగంగా సోమవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో గత ఐదేళ్ల గ్రామాలు నిర్లక్ష్యానికి గురై అభివృద్ధి లేకుండా పోయిందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి "పల్లెపండుగ" ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో పలు గ్రామాలలో పండగ సందడి వాతావరణం నెలకొందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

**విజయ బట్టర్.**
**ఆలయ ప్రధాన అర్చకులు.**



కడప, కార్పొరేషన్ అక్టోబర్ 14(తరణం విలేఖరి) దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గడ్డి బజార్ లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో 10 రోజులు స్వామివారికి అభిషేకాలు, విశేషాలంకరణలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన పూజారి విజయ్ బట్టర్ స్వామి తెలిపారు. పది రోజులు స్వామివారికి వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకరణలు చేసి విశేష పూజలు, కుంకుమార్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు, విజయ స్వామి తెలిపారు. ఉదయము 5 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించ మనీ, 9వ రోజు నగరోత్సవము కన్నుల పండగ నేత్రనందంగా నిర్వహించమని డప్పు వాయిదాలు, వేషాలంకరణలతో, బాణాసంచా మెరుపులతో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు, ఇంతటికార్యక్రమానికి నిర్వహణకు సహకరించిన ఆలయ కమిటీకి, దసరా నవరాత్రి ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

**మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు**
**ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ**

(విశాఖపట్నం.అక్టోబర్ 14, తరణం ప్రతినిధి)ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న హిందూ మహా సముద్రం మీదుగా ఆవర్తనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఈ మేరకు ఆ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.రానున్న 48 గంటల్లో బలపడి పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు,పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాల వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని,బుధ, గురువారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. నేడు,రేపు బాపట్ల,ప్రకాశం, నెల్లూరు,కర్నూలు,నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. నెల్లూరు,వైఎస్ఆర్, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి,విశాఖ,అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉందన్నారు.పశ్చిమగోదావరి, కృష్ణా,పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.భారీ వర్షాలకు వాగులు,కాలువలు పొంగి పొర్లే అవకాశం ఉందన్నారు.పాత బిల్డింగ్స్ వదిలి ప్రజలు సురక్షిత భవనాల్లో ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు,పశువులు,గొర్రెల కాపరులు చెట్లు కింద,పోల్స్, టవర్స్ కింద బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.

# హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య**



సిద్ధవటం అక్టోబర్ 14(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్ధవటం లో ఆదివారం రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ శనివారం కడప నగరంలో నూతనంగా ప్రారంభించబడిన శ్రీకృష్ణ డెంటల్ కేర్ వైద్యశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.మా ఆహ్వానాన్ని మన్నించి మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి డెంటల్ కేర్ వైద్యశాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి వచ్చిన అతిథులకు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు డెంటల్ వైద్యులు డాక్టర్ బండారు బ్రిజేష్ కృష్ణ మాట్లాడుతూ కడప నగరంలో నూతనంగా ప్రారంభోత్సవం చేసిన డెంటల్ వైద్యశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా డాక్టర్ బ్రిజేష్ కృష్ణ మాట్లాడుతూ ఈరోజు నేను ఈ స్థాయికి ఎదిగానంటే మా తల్లిదండ్రుల కృషి పట్టుదల వల్లే ఈరోజు నూతన వైద్యశాల ప్రారంభోత్సవం చేశామని అలాగే మీ అందరి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు

# గూడూరు రెండో పట్టణ పరిధి లోని గాంధీనగర్ లో దారుణం





నెల్లూరు అక్టోబర్ 14(తరణం బ్యూరో )గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ లో దారుణం చోటుచేసుకుంది. అత్తమామలు క్రిష్ణయ్య,ధనమ్మలపై వారి అల్లుడు గుత్తి సుబ్రమణ్యం అలియాస్ సుభాష్..పలువురితో కలిసి కత్తులతో దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ధనమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అత్తమామలపై సుబ్రమణ్యం ఎందుకు దాడి చేశాడు అన్న వివరాలు తెలియాల్సి ఉంది.

15.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/14/2024 6:35 PM Page 8



# జిల్లాలో పారదర్శం గా మద్యం దుకాణాలు కేటాయింపు

### -కలెక్టర్ ఆనంద్





నెల్లూరు అక్టోబర్ 14 (తరణం బ్యూరో )జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్భ కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న టెండరు దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. రెండు టేబుళ్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు చెప్పారు. ఒక టేబుల్ వద్ద తాను, మరొక టేబుల్ వద్ద జాయింట్ కలెక్టర్ పూర్తిగా ప్రక్రియను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872మంది టెండర్లు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీ 2024-2026 విజయవంతం

### - లాటరీ ప్రక్రియ విధానం ద్వారా ఎంపిక
### -జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి






కడప అక్టోబర్,14 (తరణం బ్యూరో)సోమవారం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ ప్రక్రియ విధానం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో 2 కౌంటర్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించడం జరిగిందని సదరు నివేదికను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ లాటరీ ప్రక్రియ కు జడ్పి కార్యాలయం ఆవరణలో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేయడం జరిగిందన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను ప్రారంభించి నిర్వహించారు.నూతన మద్యం పాలసీ 2024-2026 మేరకు జిల్లాలో 139 మద్యం దుకాణాలకు (కడప జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్ ల వారీగా దుకాణాల వివరాలు కడప స్టేషన్-30, సిద్ధవటం స్టేషన్-8, ఎర్రగుంట్ల స్టేషన్-14, జమ్మలమడుగు స్టేషన్-14, ప్రొద్దుటూరు స్టేషన్-19, పులివెందుల స్టేషన్-16, ముద్దనూరు స్టేషన్-7, మైదుకూరు స్టేషన్-16, బద్వేలు స్టేషన్-15 ఉన్నాయి అని సంబంధించి జిల్లాలో మొత్తం-139 ఉన్నాయన్నారు.) అందుకు 3257 మంది దరకాస్తూ చేసుకున్నారని, 139 మద్యం దుకాణాలకు 139 మందిని లాటరీ ప్రక్రియ విధానం ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ వినోద్ కుమార్ నాయక్, కడప ఎక్సైజ్ సి ఐ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగల్లు నీరు గ్రామాలకు అందించేందుకు కృషి చేయాలి

### - సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకుడు అంకన్న



లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 14 తరణం విలేఖరి రైతులు ప్రజల కోసం అన్ని గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందించడానికి కృషి చేయాలని సోమవారం నాడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకుడు అంకన్న విన్నవించారు.ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలో రైతులు ప్రజల కోసం వెలుగల్లు సాగునీరు,త్రాగు నీరు అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తిరిగి ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ కొత్తగా ఏర్పాటు చేయాలని లక్కిరెడ్డి పల్లె మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ తీవ్రంగా ఉందని అధికారులు పట్టించుకోవడంలేదని వేంపల్లి రాయచోటి రోడ్డు పూర్తి కాకపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారని త్వరగా పూర్తి చేసే దానికి చర్యలు తీసుకోవాలని జాండ్రపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అనుబంధంగా ప్రభుత్వ బీసీ వసతి గృహం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని మంత్రిని కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు స్వరూప్ తేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### -భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 14 , తరణం విలేఖరి పందిళ్ళపల్లె గ్రామంలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు" రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు శంకుస్థాపనలు చేసిన పనులన్నీ వచ్చే సంక్రాంతి పండుగ లోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి

### -అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలి
### -ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా పనిచేయాలి
### -నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
### -దీపావళి నుండి పేదలకు మూడు సిలిండర్లు
### -త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
### -రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 14 (తరణం విలేకరి)అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక వెనకబడి ఉందని ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో రాజకీయాలకతీతంగా పని చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ ఇక్కడ మౌలిక వసతులు సరిగా లేవని త్వరలో ప్రతి కార్యాలయానికి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలోనిరాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో అధిక వర్షాభావ పరిస్థితులు ఉండడంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు నూతన బోర్లు వేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇకనుంచి కొత్తగా మంజూరయ్యే ఇళ్లకు ప్రభుత్వం 4000 రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్కీం గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు మంత్రివర్యులు సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎవరు చేయని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కల్లులా భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో 14.5 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. నేడు వర్షం వస్తున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 10 కోట్ల రూపాయల సిమెంటు రోడ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పెన్షన్లకు సంబంధించి 2000 నుంచి మూడువేల రూపాయలకు పెన్షన్ పెంచేందుకు సంవత్సరానికి 250 రూపాయలు పెన్షన్ పెంచుతూ ఐదు సంవత్సరాల కాలం పట్టిందని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకేసారి నాలుగు వేల రూపాయల పెన్షన్ పెంచి అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు చూడడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో నేడు ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి అన్న మాట ఉండదని అన్నారు .రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 100 అన్నా క్యాంటీన్ లు,రెండో విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు.దీంతో దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా అన్న క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ. పూరి,ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్-డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సుస్థిరమైన పాలన అందించేందుకు సహకరించాలన్నారు. రాబోయే దీపావళికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాజధాని ఏదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉండేదని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అమరావతి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాన్ని రతనాలసీమగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో రెడ్డయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.